సూర్య
నేటి దినపత్రిక
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,29 నవంబర్ 2024
8 పేజీలు

## అమరావతిలో జ్యోతిరావు పూలే
# 30 అడుగుల విగ్రహం ప్రతిష్టించాలి

**– ఆల్ ఇండియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంగారం**



**భీమవరం,మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు గంగారం, జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు సూర్యశెట్టి కల్పన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గంగారం మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావుపూలే సమాజంలో సామాజిక అసమానతలను - తరువాయి 2లో..

## విద్యతో పాటు క్రీడలకూ
# సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

**– సాంఘిక,సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్**





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. పెదవేగిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో రాష్ట్రస్థాయి క్రీడల పోటీలను గురువారం ఆయన జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు .క్రీడలలో విజయం అనేది నిరంతర అభ్యాసంతో సాధ్యపడుతుందన్నారు. ఉపాధ్యాయులు క్రీడల పట్లఆసక్తి కలిగిన విద్యార్థినీ,విద్యార్థులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు, క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నదని, క్రీడల అభ్యాసనకు అవసరమైన బూట్లు, క్రీడా సామాగ్రిని ఆసక్తి ఉన్న ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్నదన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుల వివరాలు ఫొటోలతో సహా తమ శాఖ ప్రచురించే మ్యాగజైన్ లో ప్రచురించి మరింత ప్రోత్సహిస్తామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎంత డబ్బు ఉన్నా ఆరోగ్యాన్ని కొనలేమని కోవిడ్ అందరికీ - తరువాయి 2లో..

## 30నే డిసెంబర్
# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**: జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛను పథకంలో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కారణంగా నవంబర్ 30వ తేదీనే లబ్ధిదారులకు పెన్షన్ చెల్లించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 1 వ తేది ఆదివారం కావున రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం నవంబర్ 30వ తేదీ ఉదయం 6గంటలకు ప్రారంభించాలని ,30 వ తేదీ శనివారం ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 2 తేదీన పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర తెలిపారు. జిల్లాలో డిసెంబర్ నెలలో 2,62,836 మంది ఫించన్ దారులకు 112.68కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా 30వ తేదిన 100శాతం ఫించన్లు పంపిణీ జరగాలని దానికి అనుగుణంగా అధికారులు చెరువులు చేపట్టాలని చెప్పారు. జిల్లాలో డిసెంబర్ నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 30న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలి, అలాగే ఫించన్ పంపిణీ సిబ్బంది 5298 మంది తప్పకుండా ఉదయం 6గంటలకు పంపిణీ ప్రారంభించాలని ఫించన్ పంపిణీ దారులు అందరూ మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తి చేయాలని, ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమిషనర్‌లు పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు.

ఈకార్యక్రమము నందు డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఆర్.విజయరాజు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. శాంతి నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలేవర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, కూటమి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంటరానితనం,కులవ్యవస్థనిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు - తరువాయి 2లో..

# ప్రత్యేక స్థానంలో ప.గో.జిల్లా

**- ఈ దిశగా విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించాలి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలిపేలా విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పన ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై విజన్-2047 డాక్యుమెంట్ రూపకల్పన,జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాల ప్రగతి,రాష్ట్రస్థాయిలో చర్చించాల్సిన, ఫ్లాగ్ చేయాల్సిన అంశాలు, గత ఆగస్టు 5న అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఈ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా డాక్యుమెంట్‌కు ప్రత్యేక స్థానం ఉండేలాఅన్నిఅంశాలపై పకడ్బందీగా డాక్యుమెంట్‌ను రూపొందించాల న్నారు. ఇప్పటికే తయారుచేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను సంబంధిత శాఖ అధికారులు ఒకటికి, రెండుసార్లు పరిశీలించి లోటుపాట్లను సరిచేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో చేపట్టిన రహదారుల గుంతలు పూడ్చివేత, పంచాయతీరాజ్ శాఖలో చేపట్టిన వివిధ భవన నిర్మాణ పనులు, పల్లె పండుగ - తరువాయి 2లో..



## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ నాయకర్

**నరసాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, నర్సాపురం పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ నివాసానికి గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా, భీమవరం పట్టణంలో నాయకర్ మర్యాద పూర్వకంగా కలిసారు. నర్సాపురం నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, అందే దొరబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డాక్టర్ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ వారిచే అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. "మనం మరణించిన తర్వాత కూడా జనం మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే చదవదగ్గ పుస్తకాలు రాయాలి లేదా రాయదగ్గ పనులు చేయాలి" – అన్న చందాన అవయవదానంతో మరొకరి జీవితంలో వెలుగునింపుతూ మరణం సంభవించినా మృత్యుంజయుడిలా బ్రతకమంటూ ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాలలో అవయవదానం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.వి. రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామస్వరూప్ జవహర్, ప్రముఖ సంఘసేవకులు, ఆర్గాన్ డొనేషన్ పిఆర్ఓ పాలడుగు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారుపాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ఎండి షాహిద్దీన్ మాట్లాడుతూ మన అవయవాలు మరొకరికి జీవితాన్ని ఇస్తుంటే అంతకంటే ఆనందం మరొకటి ఉండదని అన్నారు. రక్తదానం, నేత్రదానం పట్ల ప్రజలలో అవగాహన ఉన్నదని ఇప్పుడు అవయవ దానంపై అవగాహన కలిగించడం గొప్పపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా డా?డి. వి. రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏస్థితి లో ఏ అవయవాలను దానం చేయవచ్చునో విద్యార్థులకు వివరించారు. స్నేహ హాస్పిటల్ డాక్టర్ జవహర్ మాట్లాడుతూ మాట్లాడుతూ తోటివారికి సహాయం చేయడంలో ఆనందం ఉన్నదని విద్యార్ధి యవత ఆరోగ్యంగా ఉంటూ అవయవదానం చేయడంలో ముందుండాలని అన్నారు. అవయవదానంపై అపోహలు వద్దు అని అవగాహన చాలా అవసరమని అన్నారు. మానసికంగా దృఢంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మరణించిన తర్వాత మానవ శరీరం వృధా కాకూడదని శరీరంలో పనికివచ్చే అవయవాలు దానం చేయాలనే ఆలోచన అందరిలో కలగాలని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారితో అవయవదాన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్.బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషా రెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జట్ల గణేష్, ఎంబీఏ విభాగాధిపతి పి.గంగాధర్ , ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు, బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సుంకరివారి తోట పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు డి5 సెక్షన్ పరిధిలో 33/11 కె.వి సుంకరివారి తోట సబ్ స్టేషన్లో11 కె.వి కోడెలు ఫీడర్ పరిధిలో గల మాదేపల్లిరోడ్, సుంకరివారి తోట, ప్రేమలయం, గాయత్రి నగర్ రోడ్డు లైన్లో గల చెట్లు నరుకుటకు 29వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నా 12 గం.ల వరకు పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది. ఈ విషయాన్ని ఏపీ ఇపీ డిసిఎల్ ఏలూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.యం అంబేద్కర్తెలిపారు.కనుక వినియోగ దారులు గమనించి సహకరించవ లసినదిగా కోరారు.

## అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత.. కేసు నమోదు

**పాలకోడేరు, మేజర్న్యూస్ :**తమకు అందిన సమాచారం మేరకు గురువారం రాత్రి ఏడున్నర గంటలకు తన సిబ్బందితో పెద లోగిళ్ళు ప్రాంతానికి వెళ్ళగా, తమను చూసి మల్లుల వీరాస్వామి అనే వ్యక్తి పారిపోతుండగా, తాము పట్టుకున్నామని అతని చేతి సంచి తనిఖీ చేయగా, 180ఎంఎల్ 9 అక్రమ మద్యం సీసాలు దొరికాయని ఎస్ఐ తెలిపారు.వాటి విలువ 891 రూపాయలు అని పాలకోడేరు ఎస్ ఐ మంతెన రవివర్మ తెలిపారు. నిందితుని పై కేసు నమోదు చేశామని వివరించారు.

## జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**కాకినాడ, మేజర్న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా కాకినాడ సిటీ గర్ల్స్ పాలిటెక్నిక్ దగ్గర 93 బీసీ కులాల ఐక్యవేదిక మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా యావత్ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు బడుగు బలహీన పేద అగ్రకుల వర్గాల వితంతువులకు విద్య కోసం పోరాటం చేసిన మహాయోధుడు మహాత్మ జ్యోతిబాపూలే వారు అగ్రకులాల వారితో సమానంగా ముందుకు సాగాలి అంటే విద్య ఒక్కటే దీనికి సరైన ఆయుధమని చెప్పి ఆయన ఆయన భార్య సావిత్రిబా పూలే ఇద్దరు కలిసి ఈ దేశా బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల కోసం ప్రాణి త్యాగాలు చేసిన మహా దంపతులు వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థిని విద్యార్థులు పయనించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈ మీడియా ద్వారా మా బీసీ బడుగు బలహీన వర్గాల విన్నపము గత ప్రభుత్వంలో అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తు విజయవాడలో పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చోల్లంగి వేణుగోపాల్, పెరిక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వనపర్తి బద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆవుపాటు ఉమాశంకర్, సంచార జాతులు డైరెక్టర్ పెద్దిరాజు, మాజీ శెట్టిబలిజ డైరెక్టర్ ప్రభాకర్, 44వ వార్డ్ మాజీ కార్పొరేటర్ హైవి రమణ, పెంకె శ్రీనివాస్ బాబా, తెలుగుదేశం రూరల్ నాయకులు రాయుడు నాగేశ్వరరావు ,రాజ్ కుమార్, పెంకె శివ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఉడిపి స్వామీజీకి అపూర్వ స్వాగతం



కాకినాడ, మేజర్న్యూస్ : ఉడిపి శిరూర్ మఠాధిపతులు శ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీకి గురువారం మధ్యాహ్నం స్థానిక రాఘవేంద్ర స్వామి బృందావనం ప్రాంగణంలో శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన సేవా సమితి ట్రస్ట్ మరియు భక్తులచే ఘనంగా స్వాగతం పలికారు. తొలుతా రాఘవేంద్ర స్వామి మఠా ప్రధాన అర్చకులు రవీంద్ర భట్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుగా స్వామీజీకి పూలమాల ఆహ్వానించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి స్వామీజీ ప్రత్యేక హారతులు చేశారు.భక్తులు ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ కలియుగ కల్పవృక్షమైన శ్రీ రాఘవేంద్ర స్వామి అనుగ్రహాన్ని అందరూ పొందాల్సిందేగా సూచించారు. హిందూ ధర్మ ప్రచారానికి అందరూ కంకణబద్ధులై ఉండాలన్నారు. ఆధ్యాత్మికం అనేది సమాజ అభివృద్ధికి దిక్సూచి వంటిదని స్వామీజీ అన్నారు. సమితి ట్రస్ట్ కమిటీ కోశాధికారి వై వెంకటేష్ సభ్యులందరినీ పరిచయం చేశారు.

మఠ ప్రధాన అర్చకులు రవీంద్ర భట్ కుమారుడు చిరంజీవిప్రాణేష్ భట్టు హనుమాన్ వేషధారణ అందరిని అబ్బురపరిచింది. కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు భగీరథ శర్మ, కార్యదర్శి వై.రాఘవేంద్రరావు, సంయుక్త కార్యదర్శి సత్యరాజు వెంకటరత్నం, కోశాధికారి వై.వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎస్.అనంత రామారావు, కాకినాడ మధ్వ సభ కమిటీ కోశాధికారి వేముగంటి రాము, సంయుక్త కార్యదర్శి డాక్టర్ యాతగిరి పరశురామ్, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్, శ్రీ బాలాజీ ఫర్నిచర్స్ అధినేత బి.శ్రీనివాసరావు, మాధ్వపురోహితులు యాతగిరి పరశురామాచార్, రాచూరి రామకృష్ణ భక్తులందరికీ స్వామీజీ ఆశీర్వచన పూర్వక మంత్రాక్షితలు అందజేశారు. ఉడిపి శ్రీకృష్ణ పూజా పర్యాయ తాలూకు ఆహ్వాన పత్రాలను స్వామీజీ భక్తులకు అందజేసి 2026 నుండి రెండు సంవత్సరాల పాటు జరిగే పర్యాయ పూజల్లో పాల్గొనవలసిందిగా స్వామీజీ భక్తులను ఆహ్వానించారు.

## డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యునిగా అబ్బినేని విజయ కుమార్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్గా, సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శిగా,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, ముగ్గురు నామినేటెడ్ సభ్యులలో ఒక సభ్యునిగా రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి వారి సంప్రదింపులతో రాష్ట్ర ప్రభుత్వం అబ్బినేని విజయ కుమార్ను నియమించింది. ప్రస్తు తం ఆయన ఏలూరు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా ఉన్నారు. అదనపు పబ్లిక్ ప్రాక్యూక్యూటర్గా పనిచేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్జి ,జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్ పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు మరిన్ని సేవలు అందించచటానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలందరికి అందుబాటులో న్యాయం అందేలా కృషి చేస్తానని విజయ కుమార్ తెలియచేసారు.

## అమరావతిలో జ్యోతిరావు పూలే 30 అడుగుల విగ్రహం ప్రతిష్టించాలి

మొదటిపేజి తరువాయి

వ్యతిరేకించి, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన మహానుభావుడు అని చెప్పారు. వితంతు వివాహాలకు అండగా నిలిచి, మహిళా విద్యను ప్రోత్సహించినందుకు ఆయన "మహాత్మ" అనే బిరుదును అందుకున్నారు. 1890 నవంబర్ 28న ఆయన పరమపదించారని,ఆయనసేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.జ్యోతిరావు పూలేతన భార్య సావిత్రిబాయికి విద్యాబోధన చేసి, ఉపాధ్యాయ వృత్తిలోకి తీసుకువచ్చి,మహిళా విద్యా విస్తరణకు మద్దతుగానిలిచారని వివరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 30అడుగుల విగ్రహాన్ని అమరావతిలో నిర్మించాలనీ,ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఉప స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు,శాసనమండలి చైర్మన్ మోషేను రాజులకు వినతి పత్రం ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులుకన్నబాబు,వాసులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

మొదటిపేజి తరువాయి

పాఠాలు నేర్పిందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యు ఆర్ఈఐ సంస్థఅకాడమిక్ మానిటరింగ్ అధికారిఎన్.సంజీవరావు, ఏ.ముళ్ళ కృష్ణ,బి.విమల్లెశ్వరావు(ఏఎంఓ)ఏలూరుజిల్లా (ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ఇఐఎస్) సంస్థ ఏలూరు,తూర్పు,కృష్ణాజిల్లాల సమన్వయఅధికారులుఎన్.భారతి, జి.వెంకటరావు ,కె.ప్రేమావతి ,ప్రభృతులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అతిథులను అలరించాయి.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే

మొదటిపేజి తరువాయి

విద్యను అందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా భారత దేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని ఎంపీ తెలిపారు. సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వీర్ల ప్రతాప్, కాట్రు బాలకృష్ణ, మాగంటి హేమసుందర్, ఎంపీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక స్థానంలో ప.గో.జిల్లా

మొదటిపేజి తరువాయి

కార్యక్రమంలో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎస్టిపి ప్లాట్లు, డంపింగ్ యార్డ్ లు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం మోహన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించాలి : గ్రామపంచాయతీ కార్యదర్శుల వినతి



భీమడోలు,మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు, గ్రామ సచివాలయాల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న తమపై పని భారం తగ్గించాలని , ఒత్తిళ్లతో పెరిగిన పని భారం తో పాడైపోతున్న తమ ఆరోగ్యం, కొన్నిచోట్ల దురదృష్టవశాత్తు వివిధ కారణాలవల్ల చనిపోతున్న తమను ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శుల యూనియన్ పిలుపుమేరకు గురువారం భీమడోలు మండల పరిషత్ అధికారిణికి గ్రామపంచాయతీ కార్యదర్శులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపం చాయతీ పరిపాలన సజావుగా కొనసాగేందుకు ప్రజా ప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గాల సహకారం తీసుకుంటూ ఇబ్బందులు లేకుండా పరిపాలన కొనసాగేందుకు తమ వంతు సహకారాన్ని అందజేస్తునట్లు తెలిపారు. పంచాయతీల ద్వారా వివిధ పనుల నిర్వహణకు నిధులు ఖర్చు చేసే అవకాశం లేనందున వ్యక్తిగతంగా సదరు ఖర్చును భరిస్తున్నట్టు తెలిపారు. వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేసేందుకు తమ సెలవు దినాలలో సైతం పని చేస్తున్నట్టు తెలియజేశారు. తమ మాతృ సంస్థ కేటాయించిన. పనులతో పాటు పంచాయతీరాజ్ చట్టానికి చెందిన ఇతర పనులు,అనుబంధ పనులు వివిధ యాప్ ల నిర్వహణ ఇతర పనులను చేస్తున్నట్టు. తెలియజేశారు. ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ, పారిశుధ్య పనుల నిర్వహణకు ఒకొక్క సమయంలో సొంత నిధులను ఖర్చు చేయవలల్సి వస్తుందని చెప్పారు. హౌస్ హోల్డ్ సర్వే, ఎన్.పి.సి.ఐ. సర్వేలు బాధ్యతల నుంచి కొన్ని శాఖలు తప్పుకున్నప్పటికీ వాటిని సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని, వారిపై పని భారం పెరుగుతుందని చెప్పారు.

# నేడు అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు మండలం , నార్త్ - ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33 కె.వి అశోక్ నగర్ సబ్ స్టేషన్ మరమ్మతు చేయుటకు 29వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు మరమ్మతులు చేయడం జరుగుతుందని, ఏపీ ఈపీ డి సి ఎల్ ఏలూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె ఎం అంబేద్కర్ తెలిపారు. అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఆర్ ఆర్ పేట,4 గుళ్ళ సెంటర్, పానుగంటి వారి వీధి, అతిధి హోటల్ రోడ్ శంకరమఠం, విజయ విహార్ సెంటర్, అమీనాపేట, అశోక్ నగర్, పతేబాద్, మోతేవారితోట, దాసరి ఎర్రయ్యవీధి, నరసింహారావు పేట ,పవర్ పేట, పోలీస్ క్వార్టర్స్,ప్రభుత్వ హాస్పిటల్ ఏరియా, కలెక్టర్ ఆఫీసు ఏరియా,జడ్పీ ఆఫీసు ఏరియా,రంగూన్ మేడ రోడ్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. కనుక వినియోగదారులు గమనించి సహకరించవ లసినదిగా ఆయన కోరారు.

# ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ మై ఐ హెల్ప్ యు కౌంటర్లు

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ మై ఐ హెల్ప్ యు కౌంటర్లు పెట్టవలసినదిగా జిల్లాలోని అందరూ సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశించడం జరిగిందని జిల్లా రిజిస్ట్రర్ కె.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా దస్తావేజుకి సంబంధించి స్టాంప్ డ్యూటీ ,రిజిస్ట్రేషన్ ఫీజు,యూజర్ ఛార్జీలు వివరములు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో పట్టిక రూపములో ప్రదర్శించవలసినదిగా ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు నిషేదిత ఆస్తుల జాబితాను,రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలను Igrs.ap.gov.in site ద్వారా గాని నేరుగా సబ్ రిజిస్ట్రార్ వారిని లేదా జిల్లా రిజిస్ట్రార్ వారిని గాని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలు మధ్య వర్తులను,దళారులను ఆశ్రయించి మోసపోవద్దు జిల్లా రిజిస్ట్రర్ తెలియజేశారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే




ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషివలుడు మహాత్మా జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని పళ్లెం పుణ్యేశ్వరరావు అన్నారు. ముదినేపల్లి బస్టాండ్ సెంటర్లో జ్యోతిరావు పూలే 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతులు సమాజంలో మహిళలకు విద్య నందించే ఒదుకు చేసిన కృషి ఫలితమే నేడు వారి ఉన్నత స్థితికి కారణమన్నారు. అనాటి సామాజిక , ఆర్థిక , రాజకీయ అసమానతలపై పోరాడిన యోదుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ కైకమ్మబిక్షాలు,విగ్రహ కమిటీ సభ్యులు పడమటి వెంకటరమణ ,జన్ను వీర వెంకటరమణ, ఈడే శ్రీనివాసరావు, గౌస్ బేగ్ ,కారే కోటేశ్వరరావు , సోమల వరప్రసాద్ ,పూలే అభిమానులు పాల్గొన్నారు.

# మానవత సేవలు అభినందనీయం



భీమడోలు,మేజర్న్యూస్: వివిధ సందర్భాల్లో చోటు చేసుకున్న సంఘటనలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకునే క్రమంలో కనీస సహకారం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ, మానవత భీమడోలు శాఖ సహాయ సహకారాలు అభినందనీ యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలో మానవత శాఖ. వివిధ కార్యక్రమాలను చేపట్టింది. దీనిలో భాగంగా ఇటీవల కాలంలో జాతీయ రహదారిపై దువ్వ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

వీరిలో ఒకరు కాలును కోల్పోయారు. ఈ నేపధ్యంలో ప్రమాదం కారణంగా వడ్లపట్ల గ్రామంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆరు కుటుంబాల వారికి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని మానవత సభ్యులు శుక్రవారం అందజేశారు. భీమడోలు కు చెందిన శ్రీ సాయిరాం క్లాత్ స్టోర్స్ సదరు కుటుంబ సభ్యులకు దుస్తులు,నిత్యావసరాలను సమకూర్చారు. భీమడోలు నిర్మించిన శాఖ కార్యాలయానికి నీటి వసతి కల్పన కోసం రూ 1.40 లక్షలు ట్యాంకు ఏర్పాటుకు అందజేసిన రామిశెట్టి పుల్లారావును శాఖ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పక రాంబాబు, ఆర్ గంగాధర రావు, పంచకర్ల సత్యనారాయణ, గుళ్ళ నూకరాజు దంపతులు పాల్గొన్నారు.

## కాటాలు,ఈ -పోస్ మిషన్లు మరమతుల కార్యక్రమం



పాలకోడెరు,మేజర్న్యూస్:పాలకోడేరులో తహసిల్దార్ భారతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాటాలు,ఈ – పోస్ మిషన్లు మరమత్తు చేసే క్యాంపెయిన్ గురువారం ఎమ్ఆర్ఓ కార్యాలయంలో ఏర్పా టు చేసారు.

ఈ క్యాంపెయిన్ నందు సివిల్ సప్లయ్ డిటి శేష య్య మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంగ కృష్ణ,కొల్లా సత్యనారాయణ,పాలంకి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాపు వన సమారాధన ఏర్పాట్లు పరిశీలన



నర్సాపురంరూరల్, మేజర్న్యూస్ : నియోజకవర్గ స్థాయి తెలగా కాపు కార్తీక వన సమారాధన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు.డిసెంబర్ 1వ తేదీన సీతారాంపురంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని కాపు కుటుంబాలన్నిటిని ఈ వన సమారాధనకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, యువతి యువకులచే కోలాటం,మహిళలకు మ్యూజిక్ చైర్స్,మెహందీ, హౌసీ, డాన్స్ బేబీ డాన్స్,పిల్లలకు రంగులరాట్నం, జంపింగ్, బ్రెడ్ బెలూన్, బౌన్సర్స్ గన్ షూటింగ్, తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కాపు ప్రతిభావంతులైన విద్యార్థులకు చిరు సత్కారం,వివాహ పరిచయ వేదిక,బహుళత్తర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పలువురుమహిళా నాయకులు తెలిపారు.

దాసరి శ్రీనివాస్, తమ్మిశెట్టి బాబ్జి, వలవల నాని, పోలిశెట్టి మధుసూదన్ రావు, మేడిది రాము, తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.1కోటి 81లక్షల 31లక్షల 118లు



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో గురువారం ఉదయం ఆలయ ఈ వో ఎన్ వి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 17 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికి నగదు రూపేణ రూ1,84,31,118లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి తెలిపారు.

అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 381 గ్రాముల బంగారం,4-485 కేజీల వెండి లభించినట్లు ఈఓ పేర్కొన్నారు. అలాగే 6విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు ఆలయ సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

# నూజివీడు,ఆగిరిపల్లి మండలాల్లో ఎక్సైజ్ దాడులు

**– 9 లీటర్ల నాటు సారా స్వాధీనం : రిమాండ్‌కు ముగ్గురు తరలింపు**



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నందు ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ బి.శ్రీలత ,ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు కె .వి .నాగ ప్రభు కుమార్ ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏ.అవులయ్య ఆదేశాల మేరకు నూజివీడు,ఆగిరిపల్లి మండలాల్లో దాడులు నిర్వహించారు. నూజివీడు, అగిరిపల్లి మండలము లలో నాటు సారాయి అమ్మకందారులపై జరిపిన దాడులలో 3 కేసులు నమోదు చేసి ముగ్గురు నిందుతులను అదుపులోనికి తీసుకోని 9 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొన్నారు. నిందుతులను రిమాండ్ నిమిత్తం కోర్టకు తరలించినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్, ఏలూరు పి.దుర్గా భోగేశ్వర రావు,సిబ్బంది, నూజివీడు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామమునకు చెందిన దొంతు రామరావు వద్ద 5 లీటర్ల నాటు సారా,అగిరిపల్లి మండలం, పాత ఈదర గ్రామమునకు చెందిన పల్లగాని ఆంజనేయులు వద్ద 2 లీటర్ల నాటు సారాయి,అగిరిపల్లి మండలం,శోభనాపురం గ్రామమునకు చెందిన కొందరు సుధాకర్ వద్ద 2 లీటర్ల నాటు సారాయి స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు.నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు,ముసునూరు,చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానులపైన కూడా కేసులను నమోదు చేస్తామని తెలిపారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9949539933కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని వివరించారు.

# ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా పోస్టర్ పెయింటింగ్ పోటీలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవతరం ప్రజలకు అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుంది. ఆ కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 28వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు 9,10,ఇంటర్ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు 'హెచ్. ఐ. వి/ఎయిడ్స్ అంశముపై" పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ పోటీలలో మొత్తం 81 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ స్కూల్ ,కాలేజ్‌ల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రామాన్ని ఉద్దేశించి డా.ఎమ్.నాగేశ్వర రావు, జిల్లా లెప్రసి, ఎయిడ్స్,టీబీ అధికారి వారు మాట్లాడుతూ యువత హెచ్.ఐ.వి పట్ల అప్రమత్తంగా ఉండాలనిపిలుపునిచ్చారు.పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి.బాలాజి, జిల్లా ప్రొగ్రాం అసిస్టెంట్ యస్. విజయలక్ష్మి ఎన్ .జి.ఒ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలు తనఖీ చేసిన కమీషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య గురువారంఆకస్మిక తనిఖీచేశారు.వీవర్స్ కాలనీ,కప్పల పేటతో పాటు పలు సచివాలయల ను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్, యన్‌పిసిఐ ఇతర సర్వీసుల ప్రక్రియ పై ఆరా తీశారు. సర్వర్లు ఉదయం నుండే బాగా పని చేస్తాయన్నారు. కాబట్టి సచివాలయ,ఉద్యోగులు సిబ్బంది ఉదయమే విధులు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. అనంతరం వారి హాజరు పట్టి,వారి జాబ్ చార్టులను, డైరీని, ప్రజలు పెట్టుకున్న అర్జిలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– ఒక్క ధాన్యం గింజ కూడా తడవడానికి ఎట్టి పరిస్థితుల్లో వీలులేదు**
**– అధికారులకు జెసి రాహుల్ కుమార్ ఆదేశాలు**



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మండలంలో శివదేవుని చిక్కాల, లంకలకోడేరు, బల్లిపాడు, పాలమూరు గ్రామాలలో జిల్లా జాయింటు కలెక్టరు సుడిగాలి పర్యటన చేశారు. రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును, తూకం వేస్తున్న ధాన్యం బస్తాలను పరిశీలించి, రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యము తడవకుండా భద్రపరచుకోవాలన్నారు. భద్రపరుచుటకు అవకాశం లేనివారు సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని, వారు సూచించిన ప్రాంతాల్లో భద్రపరుచుకోవచ్చని తెలిపారు.

ఈ విషయమై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును మసూళ్ళు చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు నచ్చిన మిల్లులకు ధాన్యమును అమ్ముకోవచ్చని లేదా సురక్షిత ప్రదేశాల్లో జాగ్రత్తపరుచు కోవాలని సూచించారు. మధ్య దళారులను ఆశ్రయించవద్దని,నమ్మి మోసపోవద్దని అన్నారు. అన్ని విధాల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. 17 శాతం కన్నా తక్కువ తేమశాతం ఉన్న ధాన్యమును ప్రభుత్వం నిర్ధారించిన ప్రకారం 40.600 కిలో గ్రాములు మాత్రమే వడ్ల బస్తా తూకము చూపించాలి, అంతకుమించి ఒక్క గింజ కూడా ఎక్కువ తూకము వేసి రైతు నష్టపోవద్దని అన్నారు.ఒక్క ధాన్యం గింజ కూడా ఎట్టి పరిస్థితుల్లో తడవడానికి వీల్లేదని, అధికారులు పట్టించుకోలేదనే ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో తహశీల్దారు వై.దుర్గా కిషోర్, మండల వ్యవసాయశాఖ అధికారి కె.రాజశేఖర్, వీఆర్వోలు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

## ఎస్ సి,బిసిల అభ్యున్నతికి కృషిచేసిన మహాత్మా పూలే



**ఏలూరు, మేజర్ న్యూస్ :** బలహీన వర్గాల ఆశాజ్యోతి , దళిత జాతుల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఏలూరు జూట్ మిల్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయిపూలె విగ్రహాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, బీసీ కులాల జేఏసీనాయకులు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ విఠల్ కుమార్,బీసీ కులాలు జేఏసీ చైర్మన్ లంక వెంకటేశ్వరరావు,బీసీ ఎంప్లాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామర్తి ఏసు రాజు ,బీసీ సంక్షేమ సంఘం, చైర్మన్ లక్కోజు రాజగోపాల చారి,ఉక్కుసూరి గోపాలకృష్ణ,రామ సూరి ఆర్టీసీ, మట్టా నాగేంద్ర, అజయ్‌బాబు,ఆదిశేషు , కన్నబాబు, రామారావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగుల రిజిస్ట్రేషన్‌లను పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడిలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్ సంస్థలలో ఉద్యో గ అవకాశాల కోసం వచ్చిన నిరుద్యోగుల రిజిస్ట్రే షన్‌లను శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ 10,ఇంటర్,డిగ్రీ ఆపైన ఇంగ్లీషులో మాట్లాడగలగాని, ఫ్రెషర్స్, అనుభవం కలిగిన యువతి, యువకులను తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన వారు సరైన ధ్రువ పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరవ్వాలని కోరారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ నిరుద్యోగులను కోరారు.

## పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సా శిబిరం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలంలోని రాచపట్నం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, మరియు పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా గర్భ కోశవ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించి 62 పశువులకు కైకలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. పఠాన్ ముస్తఫా ఖాన్ ఆధ్వర్యంలో పరీక్షలు జరిపి మందులను ఉచితంగా అందించి వైద్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ గన్నవరం కార్య నిర్వహణాధికారి డా. శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకొని పెయ్యదూడలను పొంది తద్వారా పాడి ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికముగా లబ్ది పొందాలని కోరారు. ఒక్కొక్క లింగ నిర్ధారిత వీర్యనాళిక ఖరీదు రూ.1350లని,అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.850 పోగా రైతు లబ్దిదారుని వాటాగా రూ.500చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి ఎదలో ఒక వీర్యనాళికను ఉపయోగించి తదుపరి ఎదలో రెండవ నాళికను (మధ్య సమయం 20 రోజులు) ఉపయోగించినప్పటికీ గేదె చూడి కాని యెడల సదరు రైతుకు ముందుగా చెల్లించిన రుసుము సంస్థ ద్వారా తిరిగి రైతుకు చెల్లించెదరని తెలిపినారు.డా. గంగవరపు రామకృష్ణ పశువులకు గర్భకోశ పరీక్షలు జరిపి వైద్యం చేసారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చూడి,పాడి పశువులకు సరైన పోషణ ఇవ్వాలని అదేవిధంగా 3 నెలల దూడల స్థాయి నుండి గర్భం ఎదుగుదల ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి డా. ప్రహర్ష ధన శ్యామ్, ఎ.లోకేష్, రాచపట్నం పశు సంవర్ధక సహాయకులు, ఇతర పశు సంవర్ధకశాఖ సిబ్బంది హాజరైయ్యారు.

# 'కొల్లేరు' పర్యావరణ పరిరక్షణకు సహకారాలు అందించాలి

## – జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందుగురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కొల్లేరు బఫర్ జోన్ నిర్ధారణకు సంబంధించిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లేరు పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతిఒక్కరి పైన ఉన్నదని, దీనిని కాపాడటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. ఇందుకు సంబంధిత గ్రామాల ప్రజలసహకారం ఎంతైనా అవసరం అన్నారు. ఎన్జిటి నిబంధనల మేరకు కొల్లేరు ప్లస్–5 కాంటూరు నుండి పది కిలోమీటర్ల పరిధిలో ఏకోసిస్టం బఫర్‌జోన్ ఏర్పాటుకు సంబంధిత గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి అభిప్రాయాలను సేకరించాల న్నారు. అనంతరం ప్రతి పాదనలను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా డిఎఫ్ఓ ఆశా కిరణ్, ఏలూరు వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ బి.విజయ,పిసిబి ఈఈ వెంకటేశ్వర్లు,డిపిఓ అరుణ శ్రీ,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు,జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్‌విఎస్ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ,జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఏ.రఘునాథ్ బాబు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి కె.గంగాధర్‌రావు,ఆర్అండ్‌బిఈఈ శ్రీనివాస్,డ్రైన్స్ ఈఈ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.వి.రామలింగా చార్యులు, ఏలూరు సిఆర్ రెడ్డి కాలేజ్ హెచ్ ఓడిఆఫ్ జియాలజి ఫిషరీస్ సిహెచ్ స్వప్న, గ్రామ ది ట్రస్ట్ డా.మనోహరి, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల వాహనం పట్టివేత : కేసులు నమోదు



పెదపాడు,మేజర్ న్యూస్: చేపల చెరువు లకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారి ఆటలను కట్టిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్. ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎపి 39 యుయు 3336 ఐషర్ ట్రక్కులలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటు వంటి వాహనము అదుపు లోనికి తీసుకుని డ్రైవర్,చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్పై తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్న చికెన్ వ్యర్థాల రవాణాను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చికెన్ వ్యర్థాలను రవాణా చేస్తున్న వారి సమాచారాన్ని డయల్ 112కు గాని ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637కు సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

# ఆక్వా యూనివర్సిటీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని లిఖితపూడి గ్రామంలో, సుమారు 72 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న అక్వా యూనివర్సిటీ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా పనులను వేగవంతంగామంచి నాణ్యతతో, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నిర్మాణ సమయంలో ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కాంట్రాక్టర్ తో ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు బందెల రవీంద్ర, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, గంటా కృష్ణ,గ్రంధి నాని, గన్నాబత్తుల ప్రసాద్, యాతం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాషల్లో కమ్మనైన భాష తెలుగు భాష

## –నన్నయ యూనివర్సిటీ రిజి స్ట్రార్ ఆచార్య సుధాకర్

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** భాషల్లో తెలుగు భాష కమ్మనైన భాష అని ,అమ్మ నేర్పిన భాష అందమైన భాషని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అభివర్ణించారు. ఎస్.వి.కె.పి డా. కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్‌లో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.వాసిలి వసంత కుమార్ రాసిన పుస్తకాలు సమాజాన్ని తెలుగు లోకాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయని ఆయన రచన శైలి అద్భుతం అని సాహిత్యాన్ని పరిశోధన దిశగా తీసుకుపోవాలని కోరారు. ఇలాంటి సదస్సులు ఇలాంటి గొప్ప రచయితలు తమ కళాశాలకు రావటం అదృష్టమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై వి వి అప్పారావు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ తెలుగు భాష పట్ల పుస్తక పఠన పట్ల ఆసక్తి ఏర్పరచుకోవాలని ప్రస్తుత కాలంలో పఠనా శక్తి తగ్గిపోతుందని ఆశక్తిని పెంపొందించే దిశగా భాషాభివృద్ధి జరగాలని కోరారు. ఈ సదస్సులో వనపర్తి సత్యనారాయణ వాసులు సాహిత్యాన్ని గేయాల రూపంలో ఆలపించారు. ఈ సదస్సులో కళాశాల అధ్యక్షులు టీ.నాగిరెడ్డి సదస్సు ఏర్పాటు చేసిన నన్నయ విశ్వవిద్యాలయం, మద్రాసు విశ్వవిద్యాలయం మరియు కళాశాల యాజమాన్యం, పాల్గొన్న ప్రతి వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు




భాషను కాపాడే ప్రయత్నంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో తమ సేవలు అందించిన డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్ రావు, కెవిఎండి.వరప్రసాద్ లను అభినందించారు. ఈసదస్సులో ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, తెలుగు విభాగఅధ్యాపకులు ఆదాంషా,సురేష్ , సుబ్బారావు కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే : మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు, మేజర్ న్యూస్,** భారతదేశ గతిని ఉన్నతి వైపు తిప్పిన మహానుభావులు ఎందరో. అలాంటి వారిలో ఒకరు జ్యోతిరావు పూలే. భార్య సావిత్రిబాయితో కలిసి ఆయన స్త్రీ విద్యకు మార్గదర్శిగా నిలిచారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా పిలవబడే మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనకి ఆదర్శప్రాయం అని ఏలూరు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు, దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కైకలూరు, కోరుకొల్లు రోడ్ లో గల మహాత్మ పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వితంతువుల దయనీయ పరిస్థితులను గ్రహించి, యువ వితంతువుల కోసం ఒక ఆశ్రమాన్ని స్థాపించారని, వర్ణ వ్యవస్థ వెలుపల తరచుగా ఉంచబడిన అణగారిన ప్రజానీకాన్ని చిత్రీకరించడానికి దళిత్ అనే పదాన్ని మొదట ఉపయోగించింది పూలే అని చాలామంది నమ్ముతారని, అంతేకాక దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆడపిల్లల కోసం నడిపే మొదటి పాఠశాలను ప్రారంభించింది ఆ మహనీయుడు పూలేనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర ముదిరాజ్ సంఘ అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, జిల్లా బీసీ నాయకులు బలే నాగరాజు, కైకలూరు మండల వైస్ ఎంపీపీ జహీర్, ఉచ్చుల చిన్నిరాజు బత్తిని కిషోర్ పాము రవికుమార్, ఆటపాక ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, సోమల శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా.కామినేని





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** గ్రామీణాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదిన ేపల్లి మండలం పెద్దగొన్నూరు గ్రామములో ఎన్.ఆర్.జి.ఇ.ఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. కె.ఎల్ నారాయణ ఫౌండేషన్ సహకారంతో ఉచిత నీటి సరఫరా వాహనాన్ని,సిమెంట్ బల్లలను అందజేయగా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కెఎల్ నారాయణ గ్రామ అభివృద్ధికి ప్రజల సౌకర్యార్థం చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, సర్పంచ్ తాడంకి శిరీషరాజేష్ ,జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య,నాగిరెడ్డి శివప్రసాద్,పరసా ఏడుకొండలు,యార్లగడ్డ గంగయ్య,ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి : సిపిఐ




**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని పేద వర్గాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మైసాక్షి. వెంకటాచారి, కూరాకుల. బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా గురువారం బెస్తగూడెం సచివాలయం వద్ద ఆందోళన నిర్వహిం చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలకు గ్రామాల్లో 2, పట్టణాల్లో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షల రూపాయిలు మంజూరు చేయాలన్నారు.కాగా పోలవరం ముంపులో లేని భూములకు వ్యవసాయ రుణాలతో పాటు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి రైతులను దళారుల చేతిలో నష్టపోకుండా చూడాలని కోరారు.అనంతరం వినతిపత్రాన్ని సచివాలయ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేష్, కంటిపల్లి లక్ష్మి,వెంకటరమణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు





**– ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఇమ్మానియేల్‌కి సన్మానం**

**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోనంగి నందు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్‌క్లబ్,ట్రేస్ఇండియాస్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ జెడ్ సి,ఎం వివి కృష్ణారావు, అధ్యక్షులు దిడ్ల యాంజిలో, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఆలీ, అప్టా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.జె.ఎ. స్టీవెన్ పాఠశాల ఉపాధ్యాయులు. కె .పద్మ టీచర్,బి.శాంతి శ్రీ,కె.శ్యామల, ఎం.అన్నపూర్ణ, ఎం.సుబ్బలక్ష్మి, క.సురేఖ తదితరులు పాల్గొన్నారు. ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యాంజిలో మాట్లాడుతూ సంస్థ తరఫున అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అందులోభాగంగా పోనంగి పాఠశాలకు, గ్రౌండ్ అంతాసిమెంట్ చేయించి, గోడలకు పెయింటింగ్స్ వేయించామని వివరించారు. స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన సంస్థ ప్రతినిధి ఇమ్మానియేల్ సహాయంతో ఈ కార్యక్రమం చేయించి నట్లుగా తెలియజేశారు, యుటిఎఫ్ నాయకులు ఆలీ మాట్లాడుతూ అందరూ బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలసంపాదించాలని అన్నారు. ఉపాధ్యాయ నాయకులు స్టీవెన్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మూడ విశ్వాసాలు,మూఢనమ్మకాలు, స్త్రీల అణచివేతపై అవిశ్రాంతమైనటువంటి పోరాటం చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మార్గాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, పాఠశాలలో అభివృద్ధి చేయడంలో ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అదేవిధంగా ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఇది సాధ్యమైందని తెలియజేశారు. స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఇమ్మానియేల్‌ను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు .

## జ్యూట్ బ్యాగులు వాడి పర్యావరణాన్ని పరిరక్షించండి



విశాఖపట్నం/ఏలూరు,మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని పరిరక్షించండి – జ్యూట్ బ్యాగులు, పేపర్ బ్యాగులు క్లాత్ బ్యాగులు వాడాలని పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాద రావు కోరారు. పెరికె ఫౌండేషన్ చే రెడ్ క్రాస్ సొసైటీ ఇండియా కి జ్యూట్ బ్యాగ్స్, ఉత్పత్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఇండియా చైర్మన్ డాక్టర్ శివనాద్, సెక్రటరీ రాజు,డాక్టర్స్ మెడికల్ స్టాప్ పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో చిన్మయ కృష్ణదాస్ అరెస్టుకు నిరసనగా ధర్నా



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఇస్కాన్ చిన్మయ కృష్ణదాస్‌ని బంగ్లాదేశ్ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేసినందుకు నిరసనగా స్థానిక వసంతమహల్ సెంటర్ వద్ద హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. బంగ్లాదేశ్ జండా దగ్ధంచేశారు.ఈ కార్యక్రమంలో రామనపూడి శివ, కె.ఎన్ .ఎస్ సుబ్రహ్మణ్యం,వెంపరాలశాస్త్రి, కోలా భాస్కరరావు, చలమాల సత్యనారాయణ, చెన్నా వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు

## జార్కండ్‌లో జిల్లా జడ్జీల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**భీమవరం,మేజర్‌న్యూస్:** ఝూర్కండ్ రాష్ట్రంలో జిల్లా జడ్జి పోస్టుల భర్తీకి ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరుచున్నట్లు ఏపి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై. లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఝూర?ండ్ రాష్ట్రంలో 15 జిల్లా జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోపుగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఏపి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై.లక్ష్మణరావు తెలిపారు.

జనరల్,ఇతర అభ్యర్థులు రూ.1,000, యస్సి, యస్టీ అభ్యర్థులు రూ.500లు చొప్పున దరఖాస్తు రుసుమును ఆన్లైన్ లో చెల్లించాలని, ధరఖాస్తు, సంబంధించిన ధ్రువపత్రాలు, ఫొటోస్, తదితర వాటిని ఆన్లైన్ ద్వారా సమర్పించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు www.jharkhandhigh court.nic.in వెబ్సైటు నందు సంప్రదించి ఆసక్తికల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై.లక్ష్మణరావు ప్రకటనలో కోరారు.

# సిపిఎస్ వద్దు - ఓపిఎస్ కావాలి పోస్టర్ ఆవిష్కరణ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** తాసిల్దార్ కార్యాలయం వద్ద పాలకొల్లు జేఏసీ అధ్యక్షులు గుడాల హరిబాబు ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం రోజు సిపిఎస్‌ని రద్దుచేయాలని కోరుతూ డిసెంబర్ 10న చలో విజయవాడ..సిపిఎస్ ఉద్యోగుల మహాసభ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జపశ్చిమ గోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు,పాలకొల్లు తహసీల్దార్ వై. దుర్గా కిషోర్ మాట్లాడుతూ సిపిఎస్ వల్ల అనేకమంది ఉద్యోగస్తులు రిటైర్ అయిన వారు పెన్షన్ లేక ఆర్థికంగా నష్టపోతున్నారని ఈ సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ని అమలు చేయుట సిపిఎస్ ఉద్యోగులకు ఎంతైనా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, ఏపీ ఎన్జీవో పాలకొల్లు తాలూకా యూనిట్ అధ్యక్షులు జేఏఎస్ చైర్మన్ గుడాల హరిబాబు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయాలని అనేక పోరాటాలు చేయుట జరిగిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ సిపిఎస్‌పై పునరాలోచన చేసి ఉద్యోగుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని వారికి న్యాయం జరిగేలాగ సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు ఎమ్ ఆర్ కే రాజు.రాయుడు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ. త్రినాద్. సెక్రటరీస్ సంఘ అధ్యక్షులు బంగారు శివరామకృష్ణ, వీఆర్వో సంఘం గౌరవ అధ్యక్షులు సిరిగినీడి వీరస్వామి. అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, ప్రసాద్. ఏపీటీఎఫ్ నాయకులు ఉదయ్ భాస్కర్ రెడ్డి. ఏపీ ఎస్ యు ఎస్నాయకులు సూర్యనారాయణ రెడ్డి,ఏపీ ఎస్సీపిసంఘం జిల్లా నాయకులు వీరవల్లి వెంకటేశ్వర రావు, పి. ఆనంద్. నరేష్. ఏసుబాబు పాల్గొన్నారు

## రాళ్లకుంటలో పేకాట శిబిరంపై దాడి




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని రాళ్లకుంట గ్రామం శివారులో పేకాట ఆడుతున్న సమాచారంతో ద్వారకా తిరుమల స్టేషన్ ఎస్ఐ టి.సుధీర్ తమ సిబ్బందితో దాడి చేశారు. దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4160 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ములకలపల్లి సర్పంచ్ మృతి





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం ములకలపల్లి గ్రామ సర్పంచ్ నువ్వుల కోటేశ్వరరావు (56) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు ఇద్దరుపిల్లలు , భార్య ఉన్నారు. సర్పంచ్ మరణ వార్త విన్న మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , టిడిపి సీనియర్ నాయకులు బొప్పన సుందరరామయ్య , బొమ్మనపాడు వైసిపి , టిడిపి నాయకులు కోటేశ్వరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బెల్ట్ షాపు నిర్వహకుడి అరెస్టు : 9 మద్యం సీసాలు స్వాధీనం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ గురువారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం భగ్గేశ్వరంలో టి.త్రిమూర్తిరావు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 9 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు ,సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## పాలకొల్లు ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఏరియా ఆసుపత్రిని ఆర్డీవో దాసిరాజు గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి, వైద్యం పొందుతున్న బాలింతలు పొందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి? భోజనం బాగుంటుందా? సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియ చెయ్యాలని పేషెంట్లకు ఆర్డీవో దాసి రాజు సూచించారు. ఆర్డీవో వెంట పురపాలక సంఘం కమీషనరు బి. విజయ సారథి, హాస్పటల్ సూపర్డెంటు ఓ.రవికుమార్, వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలగాలి

**– జిల్లాలో 64 ప్రభుత్వ హాస్పిటల్లో ప్రత్యేక అధికారులు నియామకం**
**– క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి 3 సార్లు యఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలి**

**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్లో మధ్యాహ్నం నుండి స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నాయని, రేపటి నుండి ఫిర్యాదులకు స్వస్తి పలికేలా స్నేహపూరిత వైద్య సేవలను అందించి,పేషంట్లను అక్కున చేర్చుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఆర్డీవోలు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్లు, స్పెషలిస్టులు, వైద్యాధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో మధ్యాహ్నం పూట స్పెషలిస్టులు రావడం లేదని ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 4 ఏరియా హాస్పిటల్సు, 3 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 1 జిల్లా హాస్పటల్‌కు మొత్తం 64 మంది ప్రత్యేక అధికారులను ఆసుపత్రుల పర్యవేక్షణ నిమిత్తం నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆయా హాస్పిటల్ లో పనితీరు,డెలివరీలు, అవుట్, ఇన్ పేషంట్లకు అందుతున్న వైద్య సేవలు,హాస్పిటల్స్ మంచి పురోగతి సాధించుటకు తీసుకోవాల్సిన అంశాలను పూర్తి అధ్యయనం చేసి, సాయంత్రానికల్లా జిల్లా కార్యాలయానికి పూర్తి నివేదిక అందజేయాలని ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉదయం 9 గం.లు నుండి సాయంత్రం 4 గం.లు వరకు,అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9 గం.లు నుండి సాయంత్రం 5 గం.లు వరకు,జిల్లా హాస్పటల్, ఏరియా హాస్పిటల్సు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మూడు షిఫ్టులు ప్రకారం 24 గంటలు మనస్సు పెట్టి పని చేయాలని ఆదేశించారు. క్రింద స్థాయి ఉద్యోగి నుండి స్పెషలిస్టు డాక్టరు వరకు రోజుకి మూడు సార్లు యఫ్ఆర్యాస్ అటెండెన్స్ తప్పక వెయ్యాలని, మూడు పూటలు అటెండెన్స్ ను జిల్లా కార్యాలయం నుండి పరిశీలన చేస్తామన్నారు. ఆచంట, పెనుగొండ మండలాలలో లక్ష్య సాధనలో వెనుకబడి పోయారని,లక్ష్యసాధనకు కలిసికట్టుగా పనిచేసి మంచి పురోగతి సాధించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని అప్పుడే ప్రజలకు మన వైద్యసేవలు పట్ల నమ్మకం కలిగి పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వర రావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి. సుజాతా రాణి,డియల్డివో వై.దోసిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ధ్యేయం



కలిదిండి, మేజర్ న్యూస్, గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు కల్పన కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు తెలిపారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని తెలిపారు. గ్రామాలలోని రోడ్లన్నీ విడతల వారీగా ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. అలాగే రోడ్ల నిర్మాణ విషయంలో అధికారులు కాంట్రాక్ట్ దారులు నాణ్యత ప్రమాణాల పాటించి పటిష్టమైన రోడ్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోకా తాతయ్య, దున్నా సత్యనారాయణ,తరగల శ్రీను, కోకా భీమయ్య, కోకా ఆదినారాయణ, పిల్లారిశెట్టి ఏసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ కాంట్రాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక,ఆర్థిక పోరాట యోధుడు జ్యోతిరావు పూలే



భీమడోలు,మేజర్న్యూస్: మహాత్మగా గుర్తింపు పొందిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం భీమడోలుమండలంలోని పలు ప్రాంతాలలో నిర్వహించారు .దీనిలో భాగంగాగుండుగొలను నిర్వహించిన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలనువేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ,19వ శతాబ్దానికి చెందిన సంఘ సంస్కర్తలు రైతుల గురించి పోరాడిన. ఏకైక సంస్కర్తగా జ్యోతిరావు పూలే గుర్తింపు పొందారున్నారు. ఇదే క్రమంలో సామాజిక, ఆర్థిక పోరాటాలను రెండింటిని ఆయన చేపట్టినట్టు తెలిపారు.కార్యక్రమంలో జి మురళీ, సిరి బత్తిన కొండబాబు,వగ్వాల అచ్యుతరామయ్య, బివి రమణమూర్తి పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




కైకలూరు, మేజర్ న్యూస్, స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీలత అధ్యక్షతన సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ సోషల్ మీడియాను అవసరానికి మించి వాడినట్లయితే ఇబ్బందులు ఎదురవుతాయని కళాశాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే వెళ్లే సమయాల్లో అపరిచితులకు ఫోన్ నెంబర్ ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుమారి కె.సన్నుతి మహిళా రక్షణ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ యాప్‌లు ఉపయోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ నమ్మకమైన మెసేజ్‌లు మాత్రమే ఓపెన్ చేయాలని వీడియో కాల్స్ తెలియని వారికి చేయకూడదని తరసుగా పాస్వర్డ్ మార్చుకుంటూ ఉండాలని వివరించారు. ఉమెన్ ఎంపవర్ మెంట్ కన్వీనర్ జ్ఞాన ప్రసూనాంబ మాట్లాడుతూ పర్సనల్ ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తగ్గించుకోవాలని వివరించారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, ఎక్స్ సెట్టింగులు వీలైనంతవరకు తగ్గించుకోవాలని అన్నారు. కుమారి రేణుక మాట్లాడుతూ తెరిచిన వారిని తప్ప అపరచితులను సోషల్ మీడియాలో ఫాలో చేయకూడదని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడి ఎం శివ నాగరాజు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టరేట్‌లో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్‌లు భద్రపరిచే గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోదాము తాళములు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగర్రులో ధాన్యం పరిశీలించిన ఆర్డీఓ దాసిరాజు



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** మండలంలోని ఆగర్రు గ్రామంలో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును ఆర్డీవో దాసిరాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ తుఫాను కారణంగా జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంత త్వరగా ధాన్యమును రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. లేదా ధాన్యం తడవకుండా సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు. వాతావరణం అనుకూలంగా లేదని రైతులు కంగారుపడి దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతు కష్టపడి పండించిన పంటను ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందని ఆర్టీవో దాసిరాజు అన్నారు. ఆర్డీవో వెంటతహశీల్దారు వై.దుర్గా కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి కె.రాజ శేఖర్, వీఆర్వోలు,రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు,తదితరులు ఉన్నారు.

## చెడు వ్యసనాలకు అలవాటైన డిగ్రీ విద్యార్థి అరెస్టు



ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యూజె విల్సన్ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్సై టి సుధీర్ తమ సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాలలో, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు వచ్చే భక్తులు మోటార్ సైకిళ్లు దొంగిలిస్తున్న నిందితుడిని గురువారం ఉదయం అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామం చెందిన సంగిరెడ్డి వీర గణేష్ ఏలూరులోని హాస్టల్ నందు ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ చెడు వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బులు సంపాదించుటకు మోటార్ సైకిల్ ను దొంగలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు.నిందితుడు నుండి మూడు బైకులను స్వాధీన పరుచుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అలాగే గతంలో బైక్ దొంగలిస్తూ ఉండి పోలీస్ స్టేషన్ లో పట్టుబడినట్లు విచారణలో నిర్ధారించి నట్లు తెలియజేశారు.